

# అక్షరార్చన
# AKSHARARCHANA





## మాకొద్దీతెల్లదొరతనము

పాఠంపేరు: మాకొద్దీతెల్లదొరతనము

తరగతి: 6 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారధి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాలసంఖ్య:12



ఎన్ .పార్థ సారధి

***సాధించాల్సిన సామార్థ్యాలు:-***

అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని గేయాన్ని భావయుక్తంగా చదివి, భావాన్ని సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని గేయాన్ని సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం. ఇచ్చిన కవితను చదివి, నియోజనాలను పూర్తిచేయడం.

ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: ఇచ్చిన నియోజనాల ఆధారంగా నూతన గేయాన్ని రాయడానికి ప్రయత్నిస్తారు.

ఇ) భాషాంశాలు

V. పదజాలం: అర్థాలు,వ్యతిరేఖపదాలు,సొంతవాక్యాలు రాయగల్గడం,అక్షరవిభాగంలోని గుణింతాలను,వర్ణోత్పత్తిస్థానాలను,పదక్రమాలను తెలుసుకొని పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ఆంగ్లేయుల పాలనలో భారతీయులు ఎన్నో కష్టాలను అనుభవించారు. స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని కోల్పోయారు. స్వాతంత్ర్యం కోసం ఆనాటి ప్రజలు ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేఖంగా చేసిన ఉద్యమం గురించి, వారు అనుభవించిన కష్టాల గురించి విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

అ) ప్రక్రియ : గేయం

* మాత్రా ఛందోబద్దమై పాడుకోవడానికి అనుకూలంగా ఉండే రచనే గేయం.

ఆ) ఆధారం : శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణ గారు రాసిన 'మాకొద్దీతెల్లదొరతనము' అను దేశభక్తి గేయం .

ఇ) ప్రత్యేకత: ఈ దేశం నాకేమిచ్చింది అని బాధపడడంకన్నా, దేశానికి నేనేమిచేశాను అని ఆలోచించేవాడే నిజమైన దేశభక్తుడు – గాంధీజీ. వారి మాటలను అనుసరించి అదే బాటలో నడిచిన దేశభక్తులు ఎందరో. వారిలో గరిమెళ్ళ వారు ఒకరు.తన గేయాలతో సామాన్య ప్రజల్లో సైతం స్వాతంత్ర్య ఉద్యమ ఉత్తేజాన్ని ,చైతన్యాన్ని కలిగించిన జాతీయ కవి. ద్వేశభక్తి కవితలు రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారైన వీరి గేయాన్ని పాడినా, విన్నా నాటి ఉద్యమ పోరాట దృశ్యాలు మన కళ్ళకు కనిపిస్తాయి. ఉత్తేజభరితమైన గేయం ఇది.

ఇది అభినయం చేస్తూ పాడుకోవడానికి అనువైన గేయం.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. గేయాన్ని భావంతో ,రాగంతో పాడగలగడం.

2. దేశం పట్ల భక్తిని,గౌరవాన్ని పెంపోందించుకుంటూ స్వాంతంత్ర్య వీరుల పట్ల గౌరవాన్ని పెంపొందించడం .

3. గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలగడం.

4. పాఠం లోని పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించగలగడం.

5. కొత్త దేశభక్తి గేయాలు రాయగలగడం, సేకరించగలగడం, నేర్చుకొని పాడగలగడం.

ఉ). పరిశీలనా గ్రంథాలు: శ్రీ.గరిమెళ్ళ సత్యనారాయణ గారి దేశభక్తి గేయాలు . 6 వ తరగతి పాఠ్యపుస్తకం, తెలుగు నిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం.<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>స్వాతంత్ర్యోద్యమ పోరాటాన్ని తెలిపే ఒక గేయాన్ని నేర్చుకుందాం !<br>అని తెలియజేస్తూ *శీర్షికా ప్రకటనం నల్లబల్లపై గావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*గేయ ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br>మాకొద్దీతెల్లదొరతనం<br>ప్రక్రియ : గేయం<br>* మాత్రా ఛందోబద్ధమై పాడుకోవడానికి అనుకూలంగా ఉండే రచనే గేయం | 1. చిత్రం చూడండి. చిత్రం గురించి మాట్లాడండి .<br><br>ఇంటి పని<br>మీకు తెలిసిన ఒక స్వాతంత్ర్యోద్యమ నాయకుని గురించి రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 2వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ<br>పీరియడ్ | **పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br><br>మాకొద్దీ తెల్ల దొరతనము, దేవ<br>మాకొద్దీ తెల్లదొరతనము<br>మా ప్రాణాలపై పొంచి<br>మానాలు హరియించి<br>‖ మాకొద్దీ‖<br>పన్నెండు దేశాలు పండుచున్నాగాని<br>........<br>అయ్యో! కుక్కలతో పోరాడి కూడూ<br>తినమంటాడు<br>‖ మాకొద్దీ‖<br>ధనము కోసము వాడు దారి చేసుకొని<br>.....<br>మాదు కళ్ళల్లో దుమ్మేసి కాటికి<br>దరిచేశాడు<br>‖ మాకొద్దీ‖ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ గేయ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | <br><br>సారాంశం<br>1. ఓ దేవా! భారతీయులమైన మా మానప్రాణాలను తీయడానికై అదనుకోసం చూసే తెల్లవారి (ఆంగ్లేయుల) పరిపాలన మాకు వద్దే వద్దు.<br>2. పలు దేశాలలో పంటలు పండుతున్నాయి. కాని పట్టెడన్నానికి నోచుకోలేకపోతున్నాం. ఉప్పును ముట్టుకుంటే పరిహారం విధించి మా నోట్లో మట్టిగొడుతున్నారు. కుక్కలకు వేసే అన్నం కోసం వాటితో పోరాడి ఆకలి తీర్చుకోమంటున్నారు.<br>3 ధన సంపాదన కోసం కల్లు, సారాయి అమ్ముతున్నారు. ఆ నెపంతో దాచుకున్న డబ్బును దోచుకుంటున్నారు. భార్యల మెడలలో తాళిబొట్లు ఉండనీయడం లేదు. మా కళ్లుగప్పి ప్రాణాలకే ముప్పు తెస్తున్నారు. | 1. తెల్ల దొరతనం ఎలాంటిది ?<br>జ) ప్రాణాలపై పొంచి గౌరవాలని పోగొడుతుంది.<br>2. దేనిని ముట్టుకుంటే దోషమంటాడు?<br>జ) ఉప్పును<br>3. తెల్లవాడు మన ధనం కోసం ఏమిచేస్తాడు?<br>జ) దోచుకోవడానికి దారిచేసికొని కల్లు,సారాయి అమ్మి మన ధనాన్ని దోచుకొని చివరకు భార్య మెడలో పుస్తెలు అమ్ముకొనేలా చేసి సర్వం దోచుకొంటాడు.<br>**అర్థాలు**<br>1.దొరతనము = పాలన,అధికారం<br>2.దోషము = తప్పు<br>ముల్లె =......... (సమానార్థక పదాలను వ్రాయండి)<br>ముల్లె =సంపద,ధనం<br>**ఇంటి పని**<br>1.తెల్లదొరల పాలన గురించి మీకు తెలిసినది చెప్పండి?<br>2. ఈ గేయ భాగంలోని పదాలకు అర్థాలు వ్రాయుము? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ పీరియడ్ | **పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ**<br>గాంధీ టోపీ పెట్టి పాఠశాలకు బోవ ........<br>అయ్యో! రాజద్రోహమంత రాట్నంలో ఉన్నదంట.<br>\|\| మాకొద్దీ\|\|<br>నూటనలుబదినాల్గు నోటికి తగిలించి .......<br>అయ్యో! చేటు తెచ్చుక మమ్ము చెడిపోవమంటాడు<br>\|\| మాకొద్దీ\|\|<br>వాడి తాతగారి ముల్లె దాచిపెట్టినట్లు ......<br>వాడి పాటు పాడైపోను మాటచెపితే వినడు<br>\|\| మాకొద్దీ\|\| | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ గేయ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | **భావం**<br>4. గాంధీ టోపీ పెట్టుకొని పాఠశాలకు రావద్దంటున్నారు. బడిలో రాట్నం పెట్టవద్దంటున్నారు. తలపై టోపీ తీసివేసి వీపులపై బాదుతున్నారు. రాట్నం ఉపయోగించిన వారిని రాజద్రోహులుగా జమకడుతున్నారు.<br>5. నూట నలభై నాలుగవ సెక్షన్ చీటీని నోటికి తగిలించి మాట్లాడవద్దంటున్నారు. స్వాతంత్ర్యోద్యమ గీతాలు పాడవద్దంటున్నారు. వారి అనుమతి లేకుండా ముందుకు వెళ్లవద్దంటున్నారు. భారతీయులను బానిసలుగానే బతకమంటున్నారు.<br>6. వారి తాతలు సంపాదించిన ధనం మూట ఈ దేశంలో దాచిపెట్టినట్లు ఆంగ్లేయులు స్వదేశీయులమైన మామీద దాడి చేస్తున్నారు. అనవసరమైన జగడాలు పెట్టుకుంటున్నారు. ఏమాత్రం జంకు లేకుండా ఉన్నారు. మా మాట వినకుండా ఏకపక్షంగా పరిపాలించే వీరి అఘాయిత్యాలు ఆగిపోవాలి.<br>**అర్థాలు**<br>1. నూటనలుబదినాల్గు= 144 సెక్షన్<br>2. చేటు= ముప్పు<br>*దాటి (సొంతవాక్యం వ్రాయండి)<br>* బలహీనునిపై దాడిచేయడం అమానుషం | 1. రాజద్రోహం ఎక్కడ ఉందట?<br>జ) రాజద్రోహం రాట్నంలో ఉందట<br>2. నూటనలుబడి నాల్గు అనగా ఏమిటి ?<br>జ) సెక్షన్ 144. (ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ధర్నాలు, ఉద్యమాలు చేయరాదు)<br>3. తెల్లవాడు ఏమి దాచిపెట్టినట్లు దాడి చేస్తాడు?<br>జ) తన తాతగారి సంపద<br>**అర్థాలు**<br>1. నూటనలుబదినాల్గు= 144 సెక్షన్<br>2. చేటు= ముప్పు<br>*దాటి (సొంతవాక్యం వ్రాయండి)<br>* బలహీనునిపై దాడిచేయడం అమానుషం<br>**ఇంటి పని**<br>1.భారతీయులను ఎందులకు బానిసలుగా బ్రిటిషువారు చూశారు? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 3వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | కవి పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**కవి పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవి గురించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవి గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,చార్టు<br><br>కవి : గరిమెళ్ళ సత్యనారాయణ<br>కాలం : 14.07.1893 - 18.12.1952<br>జన్మస్థలం : గోనెపాడు (గ్రామం), నరసన్నపేట (తాలూకా), శ్రీకాకుళం (జిల్లా).<br>రచనలు : స్వరాజ్య గీతములు (1921), హరిజనుల పాటలు (1923),ఖండ కావ్యాలు (1926),భక్తి గీతాలు,బాలగీతాలు. దండాలు దండాలు భారతమాత మాకొద్దీతెల్లదొరతనం – గేయాలు<br>విశేషాంశాలు : తన గేయాలతో సామాన్య ప్రజల్లో సైతం స్వాతంత్ర్య ఉద్యమ ఉత్తేజాన్ని,చైతన్యాన్ని కలిగించిన జాతీయ కవి.<br>దేశభక్తి కవితలు రాసి జైలు శిక్ష అనుభవించిన వారిలో మొదటివారు. | 1. గరిమెళ్ళ సత్యనారాయణ రచించిన రచనలు తెల్పండి?<br>జ) : స్వరాజ్య గీతములు (1921), హరిజనుల పాటలు (1923),ఖండ కావ్యాలు (1926),భక్తి గీతాలు,బాలగీతాలు. దండాలు దండాలు భారతమాత మాకొద్దీతెల్లదొరతనం – గేయాలు.<br>**ఇంటి పని**<br>ఈ పాఠ్యభాగ కవి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>ఉక్తలేఖనం<br> | పట్టెడన్నం, ధాటి, మోమాటం,సుంతైన ..<br>**ఇంటి పని**<br>తప్పులుగా రాసిన పదాలను సాధన చేసి మరలా రాయండి<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసనవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠ్యాంశాన్ని ఏమేరకు అర్థం చేసుకున్నారో, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.గేయం లోని భావాన్ని తెలుసుకోవడంలో , గేయ పఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని కవిత్వాన్ని భావానికి తగినవిధంగా చదివిస్తాను.<br>* క్రింది పంక్తులు గేయంలో ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించండి<br>(ఈ ప్రక్రియ వలన పాఠ్యాంశంపై పిల్లలు ఏమేరకు అవగాహన పొందారో తెలిసికొంటాను)<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.కవితను చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగాహనాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>ఏమి మహిమంబు గలదో నీనామమందు<br>'బాపు' అనిపేరు వీనులబడినయంత<br>నిలువునను నాడు మేనెల్ల పులకరించు<br>జల్లుమని నాదు హృదయంబు జలదరించు<br>సర్వసారస్వత ప్రపంచంబు నందు<br>సాటి వచ్చెడు వేరొక్కమాట గలదే<br>- నాళం కృష్ణారావు | 1.గేయాన్ని రాగయుక్తంగా,భావయుక్తంగా పాడండి.<br>2. క్రింది పంక్తులు గేయంలో ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించండి<br>అ) మా ధనం మూటలు దోచుకున్నాడు.<br>ఆ) ఉప్పు తాకితే తప్పంట<br>3. క్రింది ఖాళీలను సరైన గేయ భాగంతో పూరించండి.<br>గాంధీ టోపీ పెట్టి<br>.........................................<br>రావద్దు ...............................................<br>**కవితపై ప్రశ్నలు**<br>1. ఎవరి నామం వినడం వలన మేను పులకరిస్తుంది??<br>...............................................<br>2 ఈ కవిత ఎవరి గురించి చెప్తుంది.?<br>.........................................<br>3. ఈ కవితలో "అక్షరాల జంట" అని అర్థం వచ్చే పదబంధం ఏది?<br>....................................................<br>4 పై కవిత ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి..<br>..................................................<br>**ఇంటి పని**<br>గేయ భావాన్ని సొంత మాటల్లో రాయండి |

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | **ఇంటి పని**<br>i) భారతీయులు పట్టెడన్నం కోసం ఎటువంటి పాట్లుపడ్డారు?<br>ii) బడిలో చదువుకున్న ఆనాటి –ఈనాటి పిల్లల పరిస్థితి గమనించి తేడాలు రాయండి?<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు-సృజనాత్మకత**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.సృజనాత్మకంగా,వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br>** క్రింది ప్రశ్నను సృజనాత్మకంగా వ్రాయిస్తాను.<br>**ఆంగ్లేయుల పాలనలో మగ్గిన సగటు భారతీయుని ఆవేదనను ఏకపాత్రగా వ్రాయండి.** | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**సృజనాత్మకత అంశం:**<br>ఏకపాత్రను ఎలా అభినయం చేయాలో పరిచయం చేస్తాను.<br> | **ఇంటి పని**<br>i) ఆంగ్లేయుల పాలనను భారతీయులు వద్దనడానికి గల కారణాలను గేయం ఆధారంగా వివరించండి.<br>ii).బానిసతనం అంటే ఎవరూ ఇష్టపడరు.అందరూ స్వేచ్ఛనే కోరుకుంటారు ఎందుకు?<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౨ వ<br>పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల ప్రాధాన్యతను గుర్తుపెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>వర్ణమాలపై ఇచ్చిన కృత్యాలను నిర్వహిస్తాను<br>1.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>2. అర్థాలను.సమానార్థకపదాలను, వ్యతిరేఖపదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>3.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>4..దోషాలను సరిచేస్తాను.<br>5.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>అర్థాలు –సొంతవాక్యాలు<br>దొరతనం = పాలన<br>శ్రీరాముని పాలనలో అయోధ్యా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లారు<br>సమానార్థక పదాలు గుర్తించుట<br>1. చేటు కలిగించే పనులు చేయకూడదు<br>అవి జీవితానికి ఎంతో కీడు చేస్తాయి.<br>వ్యతిరేఖపదాలు<br>కావాలి X వద్దు<br>మంచి X చెడు | **ఇంటి పని**<br>* క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.<br>వాటితో  సొంత వాక్యాలు రాయండి.<br>2. కూడు లేని పేదలను ఆదరించాలి.<br>................................................................<br>3.ముల్లె సంపాదించినంత మాత్రాన గొప్పవాళ్ళము కాము<br>................................................................<br>క్రింది వాక్యాలలో సమానార్థక పదాలు (పర్యాయ పదాలు)గుర్తించి రాయండి.<br>1.అధికారం కోసం పోరాటం, ఆస్తులకోసం యుద్ధం చేయడం మంచిది కాదు<br>జ) ............ , ................<br>క్రింది పదాలను సరైన వ్యతిరేఖ పదాలతో జతపరచండి.<br>1. కావాలి ( ) అ) చెడు<br>2. మంచి ( ) ఆ) వినడు<br>3. వింటాడు ( ) ఇ) వద్దు |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| ౨ వ పీరియడ్ | వ్యాకరణాంశాలు<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల వ్యాకరణ ప్రాధాన్యతను గుర్తుపెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1.అచ్చులు,హల్లులు, ఉభయాక్షరాలు తెలియజేస్తాను<br>2.అచ్చులు,హల్లులు లోని విభాగాలను, వర్ణోత్పత్తి స్థానాలను పరిచయం చేస్తాను<br>3. పదపట్టిక నియోజనాలను పూర్తిచేస్తారు.<br>4.పరుష,సరళాక్షరాలకు ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయిస్తాను<br>5.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>౨.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**వ్యాకరణంశాలు**<br>**అక్షర విభాగం**<br>అ) తెలుగు భాషకు 56 అక్షరాలున్నాయి.<br>అచ్చులు,హల్లులు,ఉభయాక్షరాలని 3 విధాలు.<br>అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ,ఋ,ౠ,ఌ,ౡ,<br>ఎ,ఏ,ఐ,ఒ,ఓ,ఔ = (అచ్చులు -16)<br>క,ఖ,గ,ఘ.ఙ, చ,ఛే,ఛ,జ,ఝే,ఝ,ఞ ,<br>ట,ఠ,డ,ఢ,ణ, త,థ,ద,ధ,న, ప,ఫ,బ,భ,మ,<br>య,ర,ఱ,ల,ళ,వ,శ, ష,స,హ<br>= (హల్లులు -37)<br>ం (సున్నా), (అరసున్నా), (విసర్గ)<br>= ఉభయాక్షరాలు -3)<br>ఆ) అచ్చులు – విభాగం<br>1. ఒక మాత్రా కాలంలో ఉచ్ఛరించబడే అక్షరాలు –<br>అ,ఇ,ఉ,ఋ,ఌ,ఎ,ఒ - (హ్రస్వాలు )<br>2. . రెండు మాత్రల కాలంలో ఉచ్ఛరించబడే అక్షరాలు<br>ఆ,ఈ,ఊ,ౠ ,ౡ, ఏ,ఓ,ఔ – (దీర్ఘాలు ) | **ఇంటి పని**<br>1.తెలుగు భాషకు అక్షరాలు ఎన్ని? అవిఏవి?<br>2.దీర్ఘాచ్చులు రాయుము<br>3.మాత్రాకాలము అంటే ఎంత?<br>క్రింది మ్యాపింగ్ పరిశీలించి వర్ణమాల గురించి రాయండి<br> |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ<br>పీరియడ్ | వ్యాకరణాంశాలు | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**<u>సామార్థ్యాల సాధన – భాషాంశాలు</u>**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల వ్యాకరణ ప్రాధాన్యతను గుర్తుపెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1.హల్లుల వర్గలను తెలియజేస్తాను<br>2.పరుష సరళ విభాగాన్ని , వర్ణోత్పత్తి స్థానాలను పరిచయం చేస్తాను<br>3. పదపట్టిక నియోజనాలను  పూర్తిచేస్తారు.<br>4.పరుష,సరళాక్షరాలకు ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయిస్తాను<br>5.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><u>ఇ) హల్లులు - విభాగం</u><br>‘క’ నుండి ‘మ’ వరకు గల అక్షరాలను అయిదు వర్గాలుగా విభజించవచ్చు. అవి:<br>క - ఖ - గ - ఘ – ఙ - ‘క’ వర్గం<br>చ – చ – ఛ – జ –జ –ఝ – ఞ -‘చ’వర్గం<br>ట – ఠ – డ –ఢ – ణ - ‘ట’ వర్గం<br>త – థ –ద – ధ – న - ‘త’ వర్గం<br>ప – ఫ – బ – భ – మ - ‘ప’ వర్గం<br>కఠినంగా పలికే అక్షరాలు – పరుషాలు<br>తేలికగా పలుకబడే అక్షరాలు – సరళాలు<br>వర్గములలో ఉండే ఒత్తు అక్షరాలు - వర్గయుక్కులు<br>ముక్కు సహాయంతో పలికే అక్షరాలు - అనునాసికాలు<br>అంగిలి సహాయంతో పలికే అక్షరాలు - అంతస్థాలు<br>గాలిని బయటకు ఊదుతూ పలికే అక్షరాలు - ఊష్మాలు<br>పరుష,సరళాలు కాకుండా మిగిలిన హల్లులు – స్థిరాలు<br>‘క’ నుండి ‘మ’వరకు గల అక్షరాలు - స్పర్శాలు | **<u>ఇంటి పని</u>**<br>1. వర్గలు ఎన్ని? అవిఏవి?<br>2. చవర్గలు, పవర్గలు రాయండి<br>3.పరుషాలు అనగాఏవి? వాటిని పరుషాలు అని ఎందుకు అన్నారు?<br> |

-prepared by N.పార్థ సారధి. S.A (TEL) 9866647047

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ<br>పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్ధ్యాల సాధన – భాషాంశాలు**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల వ్యాకరణ ప్రాధాన్యతను గుర్తు పెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1.అచ్చులు,హల్లులు లోని విభాగాలను, వర్ణోత్పత్తి స్థానాలను పరిచయం చేస్తాను<br>2.పరుష,సరళాక్షరాలకు ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయిస్తాను<br>3.వ్యాకర్ణాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>5.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | **ఇంటి పని**<br>1. అంతస్థాలు అంటే ఏమిటి?<br>2. అనునాసికాలు రాయండి<br>3.స్థిరాక్షరాలు ప్రత్యేకత ఏమిటి<br><br>1. కింది వాక్యంలో పరుషాలను గుర్తించండి<br>కలసి చరించనిట హితము తెలుప<br>2.కింది పదాల్లో ఊష్మాలను గుర్తించండి<br>దేశం,ఝుషం,గ్రాసం,లోహం.<br> |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల వ్యాకరణ ప్రాధాన్యతను గుర్తు పెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1.వర్ణోత్పత్తి విధానాన్ని తెలియజేస్తాను<br>2.అచ్చులు,హల్లులు లోని విభాగాలను, వర్ణోత్పత్తి స్థానాలను పరిచయం చేస్తాను<br>3.వ్యాకరణాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>5.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**వర్ణోత్పత్తిస్థానాలు**<br>కంఠ్యాలు – కంఠం నుండి పుట్టే అక్షరాలు - అ,ఆ,క,ఖ,గ,ఘ,ఙ,హ, ,<br>తాలవ్యాలు – తాలువు (దౌడ) నుండి పుట్టే అక్షరాలు - ఇ,ఈ,చ,ఛ,జ,ఝ,ఞ,య,శ.<br>మూర్ధన్యాలు –నాలుకతో గట్టిగా అంగిలిని తాకుతూ పలికే అక్షరాలు -ఋ,ౠ,ట,ఠ,డ,ఢ,ణ,ర,ష.<br>దంత్యాలు – దంతాల సహాయంతో పలికే అక్షరాలు -ఌ,ౡ,చ,జ,త,థ,ద,ధ,న,ల,స.<br>ఓష్ఠ్యాలు - పెదవి సహాయంతో పలికే అక్షరాలు – ఉ,ఊ,ప,ఫ,బ,భ,మ.<br>కంఠతాలవ్యాలు – కంఠం మరియూ తాలువు సహాయంతో పలికే అక్షరాలు – ఎ,ఏ,ఐ.<br>కంఠోష్ఠ్యం – కంఠం మరియూ ఓష్ఠ్యం సహాయంతో పలికే అక్షరాలు – ఒ,ఓ,ఔ.<br>దంతోష్ఠ్యం – దంతాలు మరియూ ఓష్ఠ్యాల సహాయంతో పలికే అక్షరం – వ<br>* పై అంశాలను చిత్రపటం ద్వారా , ఉచ్చారణ చేయిస్తూ గమనింపజేస్తూ వర్ణోత్పత్తిస్థానాలను వివరిస్తాను | **ఇంటి పని**<br>1. అంతస్థాలు అంటే ఏమిటి?<br>2. అనునాసికాలు రాయండి<br>3.కింది బొమ్మను చూసి ఏ అక్షరాలు ఎక్కడనుండి ఉత్పత్తి అవుతాయో తెలుసుకోండి<br><br><br><br> |

## 8 వ సోపానం

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్**<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2.గత ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు మరలా పునరావృతం కాకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించినా విశ్లేషణ చేస్తాను.<br>4.దేశభక్తి గీతాలను పరిచయం చేస్తాను.<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, చార్టు<br><br>ప్రాజెక్ట్ వర్క్ నమూనా<br> | **ఇంటి పని:**<br>స్వాతంత్ర్యోద్యమ గీతాలను సేకరించి ప్రదర్శించండి.<br>(రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనం)<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**సామర్థ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.చమత్కార పద్యాలు కవులు ఎలా రాశారో, ఎందుకు రాస్తారో తెలుపుతాను..<br>4.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>5. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>6. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా కొన్ని చమత్కార పద్యాలను రాయమనిచెప్తాను.<br>పాఠ్యాంశ విజ్ఞానంతోపాటు చమత్కార పద్యాలను బోధించడం వలన భాషపై మక్కువ పెరుగుతుంది. మానసికోల్లాసానికి మరియూ భాషా సంపదపైన అవగాహన పెంపొడడానికి తోడ్పడుతుంది. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br>చమత్కార పద్యం<br>కరయుగంబు గలదు చరణంబులా లేవు<br>కడుపు, నడుము వీపు మెడయుగలవు<br>శిరము లేదుగాని నరులబట్టుక మ్రింగి<br>సొగసు గూర్చు దీని సొగసు గనుడి<br> | కొన్ని చమత్కార పద్యాలను సేకరించండి<br> |

## 9వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| **** | నేనివి చేయగలనా? | <u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.

(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

- అక్షరార్చన.కామ్